★ ఈ వారం కథ

# వైవిధ్యం

సూర్యుడు పశ్చిమాన కుంగిపోతూ వున్నాడు. అటువైపు ఆకాశం గోగుపువ్వులను చిదిమేసినట్టు ఎర్రగా వుంది. చిట్టడివి నుంచి పశువులను ఊర్లోకి తోలుకొస్తున్న పశువుల కాపర్లలో ఒకడు భూమ్యాకాశాలు కలిసిన చోట మండుతున్న కొలిమి లాంటి దృశ్యాన్ని చూసి అమాయకంగా తన తోటి వాళ్ళతో

"అరేయ్ మోగులు మీద మంట లేస్తుందిరో. అగో...అగో..." అని పశ్చిమ దిశన చెట్ల చాటు నుంచి ఆకాశాన్ని చూయించాడు. ఎంతో కుతూహలంతో ఉత్సాహంతో ఆ కుర్రాడి వద్ద కొచ్చిన పిల్లలు ఆకాశానికేసి చూసి "అవునురో" అని ఆమోదించారు.

అలా వాళ్ళు ఊర్లోకి అడుగు లేస్తూ వున్నారు. ఊర్లో పాడుబడిన శివుని గుడి దగ్గర తెల్ల గన్నేరు చెట్టు కింద గాలికి రాలిన పువ్వులను ఏరుకుని కొంత మంది పిల్లలు 'పీకలు'గా ఊదుతూ వున్నారు. ఆ చెట్టుకింద కమ్మగా తీయటి వాసనే స్తోంది. తెలుపు, పసుపు రంగులు మిళిత మైవున్న ఆ పువ్వుల పరిమళం పిల్లలం దర్నీ ఆకర్షిస్తూ వుంది. దళసరిగా వున్న పూరేకులు పాడుగాకుండా చూసుకుంటున్నారు పిల్లలు.

ఆ చెట్టుకు దగ్గరలో కొన్ని గుడిసెలు, పెంకుటిళ్ళు వున్నాయి. వాటిలో ఓ గుడిసె ఎరుకలి పాపమ్మది. ఆమె గుడిశె ముందు కూర్చొని పేడ తట్ట 'అడుగు' అల్లుతూ వుంది. అప్పటికి పందులు ఊరంతా తిరిగి మేత మేసి, గుడిసె దగ్గరలో గుర్ గుర్ గుర్ మంటూ తిరుగుతూ వున్నాయి.

ఎరుకలి పాపమ్మ చేతులు చక చకా కదులుతున్నాయి. బరిగెలు ఆమె చెప్పినట్టు ఒదిగిపోతూ వున్నాయి. పాదాల కింద కొంత భాగాన్ని పెట్టుకుని వేగంగా అల్లుతూ వుంది. ఆమె చూపులు అల్లుతున్న తట్టపైనే వున్నాయి.

ఎంతో విశ్రాంతితో కూర్చున్న ఆమె చూసిన వంకాయరంగు నేతచీర కట్టుకున్నది. రెండు వేరు వేరు గుడ్డలతో కుట్టిన రవికెను తొడుక్కున్నది. మెడలో నల్లపూసలతోపాటు వెండి గొలుసు ఒకటి వేలాడుతోంది. చేతి వేలికి రాగి వుంగరం ఒకటి వుంది. చేతులు కదిలించినప్పుడల్లా గాజుల శబ్దమవుతూ వుంది. ఆమె వయసు దాదాపు నలభై సంవత్సరాలుండొచ్చు.

వెలుగు పూర్తిగా తగ్గిపోవడంతో పాపమ్మకు సరిగా కనిపించడం లేదు. దాంతోపాటు పందులు దగ్గరలో గుర్ గుర్ గుర్ మంటూ గూళ్ళవైపు చూస్తున్నాయి. అందుకనే అల్లడం ఆపి అల్లిన పేడతట్ట అడుగును మిగిలిన బరిగెను, కత్తిని పక్కకు జరిపి-

"అమ్మా, నాయనా..." అంటూ బలవంతంగా లేచింది. చాలాసేపు ఒకే చోట కూర్చోవడంతో మోకాళ్ళు పట్టేసినట్టయ్యాయి. పాపమ్మ లేచి క్షణం సేపు అక్కడే నిల్చుని, గట్టిగా ఊపిరొదిలి గూళ్ళవైపు నడిచింది.

గుడిశె గోడకు ఆనుకుని వరసగా వున్న పందుల గూళ్ళ ముందు నుంచి 'సల్ప' రాళ్ళను తీసేసి పందుల వద్దకొచ్చి 'గ్గ గ్గ గ్గ గ్గ' అంటూ గూళ్ళలోకి తరమసాగింది పాపమ్మ. గూళ్ళకు అడ్డంగా వున్న రాళ్ళను తీసెయ్యడంతో కొన్ని నేరుగా గూళ్ళలోకి అలవాటు ప్రకారం చేరాయి. కొన్ని అటూ ఇటూ పరిగెత్తాయి. పరిగెత్తిన వాటి వైపు నడుస్తూ-

"నడవరాదుర్రి, మీరొక వైనం జేస్తరు. హు నడువుర్రి...ట్ట ట్ట ట్ట ట్ట..." అంటూ వాటిని గూళ్ళలోకి తోలసాగింది.

పాపమ్మ కొంత దూరం జరగగానే గూళ్ళలోకి చేరిన పందుల్లో ఒకటి రెండు బయట కొచ్చాయి. దాంతో పాపమ్మ దగ్గరలోని బరిగె అందుకుని "ఛూ... ఛూ..." అంటూ బరిగెను నేలపై కొట్టింది. ఆ చప్పుడుకు పందులన్నీ బుద్ధిగా గూళ్ళలోకి చేరాయి. ఛూ ఛూ అన్న శబ్దం విని ఆ ఇంటి కుక్క పరిగెత్తుకొచ్చి పాపమ్మ పక్కన తోక ఊపుతూ, పందుల వైపు గుర్రుగా



వుప్పుల నరసింహం

పూట పూటా గండమైన బతుకులో ఇల్లాలి 'పుస్తె' నాలుగు పూటల ఆకలి నదిని దాటించే తెప్ప. అంతకు మించిన అలౌకిక విలువను ఆమె దానికివ్వలేదు. అలాగే వాళ్ళ బతుకులను గుప్పిట్లోకి తీసుకున్న వాళ్ళకు అది లాభనష్టాలను తేల్చే సరుకు. ఆ 'పుస్తె' కిచ్చిన విలువల తేడాలో ఆయా బతుకుల తేడాలూ తెలిసిపోతుంటాయి. అంత తేడాతో వుండే ఆ రెండు రకాల బతుకులూ మన గ్రామాలలో ప్రత్యక్షంగా కనిపిస్తూనే వుంటాయి.

చూస్తూ నిలుచుంది. పందులు ఒక దాన్ని ఒకటి రాసుకుంటూ గుర్ గుర్ గుర్ మంటూ గూళ్ళలోకి చేరుకున్నాక పాపమ్మ సల్ప రాళ్ళను అడ్డంగా పెట్టే సింది. గూళ్ళలో పందులు ఒకదాన్ని ఒకటి పొడుచుకుంటూ గారాలు పోతు న్నాయి.

ఆ గూళ్ళ దగ్గర ఎంత ఊడ్చి చల్లినా 'గెదర్' వాసన వొస్తూనే వుంది. పూర్తిగా అలవాటు పడిన పాపమ్మకు కూడా ఉమ్మిని తెప్పిస్తోంది. పాపమ్మ, పక్కన ఊపి, నాలుగడుగులు వేయగానే కుక్క తోక ఆడిస్తూ వచ్చి, నాలికతో చేతిని నాకుతూ ప్రేమను ఒలకబోస్తూ కుయి కుయి మనసాగింది. దాని భాష అర్థం చేసుకున్నట్టుగా పాపమ్మ-

"ఏ...పోనే, ఇప్పుడేముందని ఎయ్యాలే? ఫో! అవతలికి ఫో..." అంటూ చేయి పైకి లేపింది.

చేతిని లేపగానే కుక్క జడుసుకున్నట్టు ఓ అడుగు వెనక్కి తగ్గి తోక ఊపుకుంటూ బజార్లోకి వెళ్ళిపోయింది.

పాపమ్మ జారాడు దగ్గరికి నడిచి గోళెంలోంచి నీళ్ళు తీసుకుని ముఖంపై చల్లుకుని, ఆ తరువాత కాళ్ళు కడుక్కుంది. కొంగుతో ముఖం తుడుచుకుంటూ గుడిశెలోకి అడుగు పెట్టింది.

అప్పుడే దీపం వెలిగించి గూనపెంక మీద పెడుతోంది పాపమ్మ కూతురు సరస్వతి. పదమూడేళ్ళ సరస్వతి అంతకు ముందు కుండతో బావి నుంచి నీళ్ళు తీసుకు రావడంతో ఆ అమ్మాయి ఎడమ భుజం నుంచి కింద లంగా వరకు తడిసిపోయింది. పాపమ్మ ఆ పూట దీపాన్ని చూడగానే తల మీద కొంగు వేసుకుని రెండు చేతులూ జోడించి నిండు మనసుతో మొక్కింది. రెండు క్షణాల తరువాత చెంపలు వేసుకుంది.

పొయ్యి వద్దకు నడుస్తున్న సరస్వతి నుద్దేశించి

"నీళ్ళు తెచ్చుడు అయ్యిందా బిడ్డా?" అనడిగింది. పచ్చిగ వున్న లంగాను చేత్తో దులుపుకుంటూ.

"ఆ...కుండలన్ని నిండినయి" అంది సరస్వతి.

ఓ పని పూర్తయినందుకు కించిత్తు తృప్తి పడుతూ "బియ్యం గాలించి పొయ్యి రాజేయి బిడ్డా..." అంది పాపమ్మ.

వెంటనే "కుండల బియ్యం లేవ్ గదనే" అంది సరస్వతి మెల్లిగ. పాపమ్మ రెప్పపాటు ఏమీ మాట్లాడక ఆలోచనలో పడింది. ఆ తర్వాత "మరి ఇప్పుడు చెప్తె ఎట్లనే? ఇప్పుడు ఏడికి పోయి తీసుకొద్దు? దీపాలు పెట్టిన యాళ్ళ ఎవలు బదలు పెడ్తరు? ఎవరింటికి బోతే ఎవరు పెడ్తరు?" అంది తలగోక్కుంటూ.

"నువ్ పొద్దుగాల బియ్యం కుండ సూస్తిని కదన్వ-బియ్యం లేవన్న సంగతి నీకు తెలుసు కదాని ఊకున్న" అంది సరస్వతి.

"ఒక ఆలోచన ఒక లెక్క అయితే నేమో యాడికుండి సాదయితుండె. ఫకర్లన్ని పెట్టుకునే వరకు ఏది యాది సాదయిత లేదు. మీ అయ్యకేమో ఏదీ పట్టలేకపాయే, సోయిలేక పాయే. ఇంట్లకు ఉప్పున్నదా? తొక్కున్నదా? పొయ్యిలకు కట్టెలున్నయా? పొయ్యి మీదికి బియ్యమున్నయా? అన్న ముచ్చటనే ఎరుక లేకపాయే-ఇంత బరిగె అడవిలకేలి తెచ్చి ఆడ పడెయ్యాలే, బుద్ధి వుంటె రెండు తట్టలు అల్లాలే, ఆడకేలి పోయి కల్లు దుకాండ్ల పడితే అయిపాయే! ఆయనకేం ఫికరు? రంగ రంగానుకుంట తిర్గుతడు. ఆయనకు సంసారమెందుకు, పెండ్లాం పిల్లలెందుకు? ఆయన పొట్టకు ఇంత కల్లు బొట్టు వుంటె సరిపాయే...ఇదంత నా మెడకు పడ్డది..." అంటూ పాపమ్మ గొణిగింది.

చాలీ చాలని సంసారంపై అసంతృప్తితో మాటలంటూ వుంటే సరస్వతి బయటకు నడిచింది. వెన్నెల పడుతోంది. పిల్లి నాలికతో మూతి రాసుకుంటూ గుడిశెలోకి రాబోతూ వుంటే సరస్వతి అటకాయించింది.

ఎవరింటికి వెళ్ళి బియ్యం అడగాలి? అన్న ఆలోచనతో సతమత మవుతూ వున్న పాపమ్మ తల గోక్కుంటూ స్వగతంలో

"చేతుల బుడ్డపైసలేదు. ఇంట్ల గింజలు లేవు. మరి ఎట్ల సంసారం ఎల్తదనుకుని 'అయ్య' కల్లు దుకాండ్లకు పోయిండో ఏమో తెలువది. ఇప్పుడు ఎవరింటికి బోతె ఎవరు పెడ్తరు? ఈ సంసారంతోని నాకయితే పిచ్చి లేసిన ట్టుంది..." అంటూ గుడిశెలో మూలకు 'కుదురు' పక్కన వున్న చేటను తీసుకుని బయటకు అడుగేసింది. అప్పుడప్పుడే ఆకాశంలో పొడుచు కొస్తున్న చుక్కలను పరిశీలిస్తున్న కూతుర్ని ఉద్దేశించి

"ఓ పిల్లా! నేను గట్లపోయి అడిగొస్త-నువ్ పొయ్యి రాజేసి పెట్టు" అంది పాపమ్మ.

"నువ్వయితే రాపో!" అంటూ తల్లిని పంపి అట్లాగే గడపలో కూలబడింది. గుడిశెలోకి జొరబడాలని చూస్తున్న పిల్లినే పరిశీలించసాగింది సరస్వతి.

వీధిలో పాపమ్మ నడుస్తూ

"శవ్వా!...ఈ సంసారంతోని ఎంత కాలం సాకులాడుదు. ఒక్క రోజు అన్న ఇగో గిది లేదు అన కుంట నిమ్మలంగ నొండుకుని తిని పండింది లేదు. ఎప్పటికి ఇదే కొల్లపురమాయే. ఉప్పవుంటే తొక్కులేకపాయే, తొక్కు వుంటే ఉప్ప లేకపాయే. ఏదీ సక్రమంగలేని సంసారంతోని ఎన్ని ఏండ్లు తిప్పల పడాలే తల్లీ... ఏం బతుకు ఇది నయినాల బతుకు ఈ బతుకు మీద మన్నువడ!..." అంటూ గొణగసాగింది.

నాలుగయిదు ఇళ్ళు దాటాక ఆ కుల నర్సమ్మ ఇంటి ముందుకొచ్చి

"ఉన్నావ్ నర్సక్కా?" అంది.

వెన్నెల వెలుగులో గోళెం దగ్గర నర్సమ్మ బాసండ్లు తోముతూ వుంది. ఎరుకలి పాపమ్మ గొంతు ధ్వని గుర్తించి అక్కడి నుంచే

"ఈడ వున్ననే...రా" అని పిలిచింది.

ఎరుకలి పాపమ్మ గోళెం దగ్గరికి నడిచి

"ఇప్పుడు తోముతున్నావ్ బాసండ్లు? బిడ్డలేదా అక్కా?" అంటూ పలకరించింది.

నర్సమ్మ తన పని తాను కొనసాగిస్తూనే

"రేపు శుక్కారం (శుక్రవారం) గదనే సావ్వికి ఇంత పెండ ఏసుక రమ్మని తోలిన పోరిని. ఇంకా రాలేదు సూడు. ఎటుపోతే అటే పోతది..." అంది.

"పెండ దొరికిందో లేదో? వొస్తుం దొచ్చు తియ్..." అంది పాపమ్మ. నర్సమ్మ ఓసారి పక్కకు తల తిప్పి పాపమ్మను చూసి.

"ఏమో చాట పట్టుకొని తిరుగుతున్నవ్ ఏం సంగతే?" అనడిగింది-

"ఎక్కడికి తిరుగుతలేను. నీ దగ్గరికి వొచ్చిన అక్క. మా పెద్ద పోరిదీసం ముట్టిచ్చినంక కుండల బియ్యం లేవని చెప్తున్నది. ఇప్పటికి ఒక్క ఇత్తు లేదు. చేతుల బుడ్డపైస గూడ లేదు. ఎట్ల? ఎట్ల? అని ఆలోచ న జేసి చాట పట్టుకోని నీ దగ్గర్కి వొచ్చిన సేరు బియ్యం బదల్ పెడ్తవేమోనని...మల్ల రెండు మూడు రోజులల్ల పెట్టేస్త..." అని ప్రాధేయ పూర్వకంగా అడిగింది పాపమ్మ.

"అయ్యో ఉంటె పెట్టెతందుకు బరువా? రేపు నాకు అవసరమొచ్చినా నీ ఇంటికి రానా గని-పాపమ్మ అక్క నువ్ ఎట్ల చెప్పినా ఇంటవ్ మా ఇంట్ల గూడా

## సాహితీలోకం

మంగిపూడి వేంకటశర్మగారు సంస్కరణ వాది. జాతీయోద్యమంలో పాల్గొన్న నిజాయితీగల దేశభక్తుడు. జాతినీ, సమాజాన్నీ నమ్ముకొని పస్తులున్న కవుల్లో ముఖ్యుడు. డెబ్బై ఏళ్ళ క్రితమే హరిజనాభ్యుదయం, జాతీయ సమైక్యత మొదలైన అంశాలపై పద్యాలలో అభ్యుదయ శంఖారావం ప్రకటించిన సుకవి ఆయన. 'కవి ప్రబోధము' పేరుతో రాసిన మంగిపూడి వారి పద్యాల నుంచి మచ్చుకి ఓ రెండు —

"కలమే కనకము గావలె
కలమే ఘనజాతి రత్నఖనిగా న. యున్
కలమే కోరందగిన స
కలమున్ సమకూర్చు కల్పకముగా వలయున్"

"ఉండనిల్లులేక పండ మంచము లేక
కడుపు నిండ త్రాగ గంజిలేక
కట్ట గుడ్డలేక కష్టించు పేదల
కతలు వెల్లడింప కవికి తగదె"

— ద్వా.నా.శాస్త్రి

బియ్యం ఇస్సట్కె, సొద్దస్తే అయ్యేటట్టు వున్నయ్ గంతే! వారం పది రోజులకింద సావుసల్ల బియ్యం తెస్తే ఇగో ఇయ్యాళ దాక అయినయ్–ఇగ రేపు ఎట్లయితదో సూడాలె?..." అంది చేసేపని ఆపి నర్సమ్మ.

'జెర ఎట్లన్న చేసి సూడక పోతివి- నీకు పుణ్యమైతది" అని ప్రాధేయ పడింది.

"నీతోడు! వుంటె పెట్టనానే?" అంది నర్సమ్మ నచ్చచెప్పే ధోరణిలో. పాపమ్మ రెండు క్షణాలు ఆలోచన చేసి తల గోక్కుని, ఏం చేయాలో తోచక, తికమక పడుతూ అటూ ఇటూ కదిలి

"పోయొస్త మరి..." ఆఖరి సారిగా అడుగుతున్నట్టుగా అంది.

"గా కొవింటి ఈరమ్మ దగ్గర్కి పో నిన్ననే అర్ధసల్ల బియ్యం తెచ్చింద్రు బదల్ పెడుతుండొచ్చు..." అని సలహా ఇచ్చింది నర్సమ్మ.

"మంచిది పోయి అడుగుత..." అని పాపమ్మ అక్కడి నుంచి కదిలింది. నర్సమ్మ తన పనిలో తాను మునిగి పోయింది.

పాపమ్మ గొణుగుతూ వీధిలో పడింది.

* * *

కొవింటి ఈరమ్మ దగ్గర సేరు బియ్యం బదులు తీసుకుని, వాటితో ఇంటికి చేరే సరికి భర్త తమ్మయ్య వాకిట్లో కూర్చొని చుట్ట కాల్చుకుంటూ వున్నాడు.

ఈ సమయంలో భర్తను పలకరిస్తే పెద్ద కొట్లాటనే అవుతదని ఊహించి పాపమ్మ కోపంగా భర్త వైపు చూసి గుడిసెలోకి వెళ్ళిపోయింది. తమ్మయ్య మాత్రం భార్యవంక చూడనైనా చూడ లేదు. చుట్ట తాగడంలో నిమగ్న మయ్యాడు.

గుడిసెలో సరస్వతి పొయ్యి రాజేసి వేడి నీళ్ళు పెట్టింది. పాపమ్మ చేతిలోని బియ్యం చెరిగి ఎసలులో పోసి వాసేసింది. ఆ పని ఈ పని చేస్తూ అదీ ఇదీ సర్దుతూ, గుడిసెలోకీ బయటకూ తిరుగుతూ అన్నం వండింది పాపమ్మ. చింత పండుతో 'తొక్కు' నూరింది.

అప్పటికి రాత్రి ఎనిమిది దాటింది. కామని కంతలో పశువుల కాపరి కుర్రాళ్ళు కోలాటం ఆట నేర్చు కుంటు న్న చప్పుడు వినబడుతూ వుంది. భజన మండలిలో భజన కార్యక్రమం ప్రారంభమవుతోంది. దూరంగా కింది



వాడలో ఎవరో కొట్లాడుతున్న చప్పుడు వినబడుతోంది. కుక్కలు అదేపనిగా మొరుగుతూ వున్నాయి. తాగుబోతు మల్లయ్య తెల్లెపదాలు, రంగయ్య పదాలు పాడుకుంటూ తన ఇంటివైపు పోతూ వున్నాడు.

పాపమ్మ ఇద్దరు కొడుకులు జీతం నుంచి ఇంటికి చేరారు. ఆ ఇద్దరు పిల్లలకూ, సరస్వతికీ, భర్త తమ్మయ్యకూ అన్నం వడ్డించింది పాపమ్మ. దీపం వెలుగులో చింతపండు తొక్కుతో వేడి వేడి అన్నం పిల్లలు ఇష్టంగా తింటూ వున్నారు. తమ్మయ్య నోటికి చింత పండు తొక్కు రుచించక కొంత తిని వదిలేసాడు. ఆ వదిలేసిన అన్నం ఇద్దరు కొడుకులకు మారు పెట్టింది పాపమ్మ. ఆ తరువాత కుండలో మిగిలిన నాలుగు మెతుకులను పాపమ్మ గంజిలో వేసుకుని కారం అంచుకు పెట్టుకుని తాగేసింది.

గిన్నెలు కడిగి, అందరికీ పరచి, దీపం వత్తి తగ్గించి సరస్వతి పక్కలోకి వచ్చి పాపమ్మ పడుకునే సరికి పది కావస్తోంది.

పాపమ్మకు నిద్ర రావడం లేదు. తెరచిన కళ్ళు తెరచినట్టుగానే వున్నాయి. కంటి మీద కునుకు పట్టడం లేదు. ఆలోచనలు తనని ఎక్కడెక్కడికో లాక్కెళుతున్నాయి. సంసారం గురించి పరిపరి విధాలా ఆలోచిస్తూ వుంది. భర్త

ఆదాయం, పిల్లల సంపాదన, తన ఆర్జన ఏదీ సంసారానికి చాలడం లేదు. వచ్చే ఆదాయం కన్నా ఖర్చు ఎక్కువ అయింది. దాంతో ఆ పూటకే ఇబ్బంది పడాల్సి వస్తోంది. పిల్లలకు చాలీ చాలని తిండి ఇంకా ఎన్నాళ్ళు పెట్టాలో ఆలోచిస్తూ వుంది. ఎటువైపు మంచి చూసినా భవిష్యత్ ఎండిన బరిగెలాగనే కనిపిస్తూ వుంది.

ఆఖరికి ఒక నిర్ణయానికొచ్చింది పాపమ్మ. తాత్కాలికంగానైనా ఇంటి పరిస్థితులు మెరుగు పడడానికి మూడు నెలల క్రితం సరస్వతి బాగులేనప్పుడు నారాయణ రెడ్డి పటేల్ దగ్గర యాభై రూపాయిలకు 'కుదువ' పెట్టిన తన 'పుస్తె'పై మరో యాభై రూపాయిలు తీసుకుని కొన్ని బియ్యం తీసుకొస్తే వారం పది రోజులు ఏ బాధ లేకుండా గడిచిపోతాయనుకుంది. ఆ తరువాత తయారైన తట్టలు అమ్మి ఎలాగో కాలం వెళ్ళదీయొచ్చు అని నిశ్చయించుకుంది. అలా ఆ విషయంపై ఆలోచిస్తూ, ఆలోచిస్తూ పాపమ్మ నిద్రలోకి జారుకుంది.

* * *

కోడి కూసింది.

కళ్ల మీద వున్న లేగదూడలు అరుస్తూ వున్నాయి.

కాకులు కావ్ కావ్‌మంటూ చెట్లపై కొమ్మలను మార్చుతూ వున్నాయి.

ఊరు మెల్లిగా మేల్కొన్నది.

పాపమ్మ గుడిసె దగ్గర పందులు గుర్ గుర్ గుర్ మంటూ వున్నాయి.

తమ విడుదల కోసం ఎదిరి చూస్తూ వున్నాయి.

పూర్తిగా తెల్లవారగానే పాపమ్మ గుండెలో గుండు పడ్డట్టు అయింది. మళ్ళీ బియ్యం కోసం వెతుకులాట. రాత్రి తీసుకున్న నిర్ణయానికే కట్టుబడి వుండాలని మాత్రం అనుకుని వాకిలి ఊడ్చి, గూళ్ళలో నుంచి పందులను వదిలి కుండలు కడుగమని కూతురు సరస్వతికి చెప్పి నారాయణ రెడ్డి పటేల్ ఇంటి దగ్గరికి నడిచింది.

పెద్ద భవంతి ఇంటి వరండాలో కుర్చీ వేసుకుని ఉదయపు ఎండలో నారాయణ రెడ్డి కూర్చున్నాడు. దాదాపు అరవై ఏళ్ళు దాటిన నారాయణ రెడ్డి ప్రస్తుతం ఇంటి వద్దనే ఎక్కువగా వుంటున్నాడు. వ్యవసాయ పనులు అతని కొడుకులు చూసుకుంటున్నారు. సన్నగా బక్కపల్చగా మొఖంపై అమ్మవారు మచ్చలతో తల నెరసి వున్నాడు నారాయణరెడ్డి. అతనికి టి.బి. జబ్బు వుందని ఊరంతా చెప్పుకుంటారు.

నారాయణరెడ్డి ఓసారి దగ్గి వాకిట్లో ఓ మూలన ఊసాడు. అప్పుడే తలనిండా కొంగు వేసుకుని వినయంగా కాస్త భయంగా బెదురుతూ వాకిట్లో ఓ మూల నిల్చున్న ఎరుకలి పాపమ్మను చూసి

"ఏమో వచ్చిన వేమే?" అనడిగాడు.

ఎరుకలి పాపమ్మ మాట్లాడ్డానికి కాస్త జంకుతూ తలమీది కొంగు సర్దుకుంటూ.

"కొన్ని పైసలు అవసరమొచ్చినయ్ పటేలా..." అంది.

"ఎప్పుడు పడితే అప్పుడు ఇయ్యనీకి ఇదేమన్న ధర్మ సత్రమానే...ఆ..." అని గట్టిగా అన్నాడు రెడ్డి.

"ఇంట్లో తమాష్ బియ్యం లేవు పటేలా. అందుకనే వొచ్చిన" అంది మెల్లిగ.

"లేకుంటె నన్నేమి చెయ్యమంటవే" అని దగ్గాడు నారాయణరెడ్డి. ఎరుకలి పాపమ్మ కొన్ని క్షణాలు మౌనంగా వుండి.

"ఆ వస్తువు (పుస్తె) మీదనే ఇంకో యాభై రూపాలు ఇయ్యండ్రి పటేల మీకాల్మొక్త..." అనడిగింది.

నారాయణరెడ్డి కుర్చీలో సరిగా కూర్చుంటూ సూటిగా ఎరుకలి పాపమ్మను చూస్తూ

"ఇంకెక్కడి వస్తువే? నువ్వు ఇన్ని పైసలు తీస్కపోతివి. అంతకు ముందు నీ మొగుడు ఇన్ని పైసలు తీసుకపోయిండు. అవ్వి, ఇవ్వి, వడ్డీ కల్పితే ఆ వస్తువ ఖరీదు కంటె ఎక్కువయింది. అందుకనే మొన్న పట్నంకు అమ్మేతందుకు పంపిన. అయినా నువ్ నెల దినాలల్ల ఇడిపిచ్చుకపోతనంటివి కదనే..." అని ఇంకేమేమో అంటూ వున్నాడు.

కాని ఎరుకలి పాపమ్మ తాను ఏమి వింటూందో తనకే అర్థం గావడం లేదు- "పట్నంకు అమ్మేతందుకు పంపిన" అన్న మాట వినగానే తన ఊహలు, ఆశలు కుప్పకూలిపోయాయి. చేతిలోకి వస్తాయనుకున్న బియ్యం మట్టిపాలు అయ్యాయనిపించింది. వారం పది రోజులు ఏ బాధ లేకుండా గడిచిపోతాయనుకుంటే మళ్ళీ బియ్యం కోసం ఎవరింటికి బదులుకు వెళ్ళాలో తెలియక అగమ్యగోచరంలో పడింది.

# షాడో
# మధుబాబు

## ఆంధ్రజ్యోతి పాఠకుల కోసం రాస్తున్న సీరియల్?

డిటెక్టివ్ నవలా రచయితగా తనకంటూ కొంత మంది అభిమానుల్ని సృష్టించుకున్న మధుబాబు ప్రస్తుతం ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రికలో వస్తున్న సీరియల్స్‌కి భిన్నమైన రచన చేస్తున్నారు. నవల ఇతివృత్తం ఎన్నిక పూర్తయింది. రచనకు శ్రీకారం చుట్టడం కూడా జరిగింది.

అయితే - **మధుబాబు** నుంచి ఆంధ్రజ్యోతి పాఠకులు ఏ తరహా రచనల్ని ఆశిస్తున్నారు? అని తెలుసుకోగోరుతున్నాం.

## 'మధుబాబు రచన'

అనగానే పాఠకుల మస్తిష్కంపై ఓ చేవ్రాలు వుంది. ఆ తరహా రచననే ఆశిస్తున్నారా? అందుకు భిన్నమైన రచనను ఆశిస్తున్నారా? సహేతుకంగా పాఠకుల అభిప్రాయాన్ని తెలుసుకోగోరుతున్నాం.

పాఠకుల లేఖలలో రచయితకు నచ్చిన ఓ లేఖకు మధుప్రియ పబ్లికేషన్, మాచవరం వారు అతి చక్కని బహుమతి (558 రూపాయిల విలువ కలిగినది) అందజేస్తారు.

పాఠకుల లేఖలు 2-8-90 లోగా ఎడిటర్, ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక, పోస్టు బాక్సు నెం. 712, విజయవాడ-520 010 చిరునామాకు పంపగలరు.